BHARATH SAMACHAR DIGITAL

19, నవంబర్ 2025, బుధవారం భారత్ సమాచార్

ఎమ్మిగనూరు వైసీపీ ఇన్‌చార్జిగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి



భారత్ సమాచార్.నెట్, కర్నూలు జిల్లా : ఎమ్మిగనూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నియమితులైన ఎర్రకోట రాజీవ్ రెడ్డి మంగళవారం కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడిని కలిసి పుష్పగుచ్ఛం అందించి, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి, రాజీవ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ముఖ్యంగా నియోజకవర్గంలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. “ప్రజలకు ఎప్పుడూ అండగా ఉండటం ప్రతి నాయకుడి ప్రాథమిక బాధ్యత” అని ఎస్వీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజల్లో ఉంటూ, పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

© 2025 Bharath Samachar